ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపు తథ్యం

- రెండో డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్‌యాదవ్
- వంగపహాడ్‌లో ప్రత్యేక పూజలు, ఇంటింటా ప్రచారం

బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

హసన్‌పర్తి, అక్టోబర్ 12 : వర్ధన్నపేట ఎ మ్మెల్యే అరూరి రమేశ్ గెలుపు తథ్య మని బీఆర్ఎస్ రెండో డివిజన్ అధ్యక్షు డు జంగ కుమార్‌యాదవ్ అన్నారు. గ్రేట ర్ రెండో డివిజన్ పరిధిలోని వంగపహాడ్ బొడ్రాయి వద్ద, అలాగే పలు ఆలయాల్లో ఎమ్మె ల్యే అరూరి రమేశ్ గెలుపుకోసం గురువారం ప్ర త్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో అ రూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్‌యా దవ్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన నాయకుడు అరూరి రమేశ్ అని గుర్తు చేశాడు. పని చేసే నాయకుడిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించా రు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కల్పనా సింగులాల్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజేందర్, ఫాక్స్ డైరె క్టర్లు సాదు ధనుంజయ, గణేశ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు పోలం అరుణ, సీనియర్ నాయ కులు రఘుపతిరెడ్డి, గండు రాజయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్


ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్పొరేటర్ జన్నుషీభారాణి, అనిల్

కాశీబుగ్గ, అక్టోబర్ 12 : నిరుపేదల సంక్షే మమే సీఎం కేసీఆర్ ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణి, అనిల్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకె ళ్లాలని సూచించారు. ప్రతి కార్యకర్త 50రోజులు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి సైనికుడిలా పని చేయా లని పిలుపునిచ్చారు. అనంతరం 5ఏళ్లు కేసీఆర్ సర్కార్ మన కోసం పని చేస్తుందని తెలిపారు. సమయం లేదు మిత్రులారా యుద్ధానికి సిద్ధం కావాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, వర్ధన్నపేట నియోజక వర్గ అభ్యర్థికి అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమిష్టి కృషితో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు, ఉద్య మకారులు ఒక్కతాటి పైకి రావా లని అన్నారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు.

మాట్లాడుతున్న మురళీధర్‌రావు

'శరీరానికి మనసుకు అవినాభావ సంబంధం'

సంగెం, అక్టోబర్ 12 : శరీరానికి మనసుకు అవినాభావ సంబంధం ఉందని సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే మురళీధర్‌రావు తెలిపారు. తెలంగాణ సైకాలజిస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మానసిక ఆరోగ్యంపై అవగా హన సదస్సు నిర్వహించారు. సదస్సుకు మురళీధర్‌రావు హాజరై మాట్లా డుతూ మనసు బాగుంటేనే మహాభాగ్యంగా ఉంటామని చెప్పారు. ఎలాంటి జబ్బులు రావని తెలిపారు. యోగ, ధ్యానం ద్వారా ఒత్తిడిలేని జీవితాన్ని గడుపవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి నీలిమ, బొజ్జ సురేశ్, టీపీఏ సభ్యులు స్నేహలత, టీచర్లు శిరీషా, అనిత, విజయ, యమున, రేణుక, సునిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వాజేడు ఏపీఎంగా లక్ష్మీదుర్గ

వాజేడు, అక్టోబర్ 12 : మండల ఏపీఎంగా అన్నపురెడ్డి లక్ష్మీదుర్గ గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు తాడ్వా యికి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మీదుర్గ వాజేడుకు బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన ఏపీఏం వెలుగు సీసీలు, అకౌంటెంట్‌తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మల్లాచారి, పొడపాటి సత్య నారాయణ, శంకరమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆటోలు ఢీ : ఇద్దరి గాయాలు

ఐనవోలు, అక్టోంబర్ 12 : రెండు ఆటోలు ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన ప్రకారం.. మండలంలోని పున్నేల్ క్రాస్ సత్యం గార్డెన్ సమీపంలో అగి ఉన్న ప్యాసింజర్ ఆటోను వెనుక నుంచి వచ్చిన ప్యాసింజర్ ఆటో ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో కొడకండ్ల మండలానికి చెందిన సాయిని ఉపేం దర్, సాయిని మల్లీశ్వరిలకు గాయాలయ్యాయి. గ్రామస్తులు, పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ జనార్దన్

పర్వతగిరి, అక్టోబర్ 12 : మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుత పాయ్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి, ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థులకు కళా శాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఆధ్వ ర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న ప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని సాధిం చే దిశగా తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యో గాలు సాధించి తల్లిదండ్రుల కు, పాఠశాలకు, కళాశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కో రారు. ఇటీవల ఫలితాలలో పోలీ సు ఉద్యోగాలు సాధించిన వడ్ల కొండ అశ్విని (సివిల్ కానిస్టే బుల్), గుగులోత్ చందూలాల్ (టీఎస్ఎస్పీ కానిస్టేబుల్), ఏ పూర్ణ రాజేశ్(టీ ఎస్ఎస్పీ కానిస్టేబుల్), ఆదొండ హరీశ్(ఏఆర్ కానిస్టేబుల్), వై స్వాతి సివిల్ కానిస్టేబుల్, జిల్లా శ్రీనాథ్ (సివిల్ కానిస్టేబుల్), పున్నం నవీన్ (సి విల్ కానిస్టేబుల్), రామావత్ దేవీలాల్ (సీఆర్ పీఎఫ్ కానిస్టేబుల్), భూక్యా సంపత్ (టీఎస్ఎ స్పీ) లక్కం సతీశ్ (ఏఆర్ కానిస్టేబుల్) సాధిం చగా వీరిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందించారు.

'బిల్ట్ కార్మికులకు వేతన సెటిల్మెంట్ చేయాలి'

మంగపేట, అక్టోబర్ 12 : బిల్ట్ కార్మికులకు వేతన సెటిల్మెంట్ చేయాలని ఏపీ ఆదర్శ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే వెంకటాచారి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం విలేక రులతో మాట్లాడుతూ బిల్ట్ కంపెనీని పిన్ క్వాస్ట్ సంస్థ నుంచి ఐటీసీ సంస్థ తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయని, త్వరలోనే వారు స్వాధీనం చేసు కుంటారని తెలిసిందన్నారు. అయితే కార్మికు లకు వేతన సెటిల్‌మెంట్ చేయకుండా కంపె నీలో ఎలాంటి పనులు మొదలు పెట్టినా కార్మి కులు అడ్డుకుంటారన్నారు. పిన్ క్వెస్ట్ సంస్థ, ఐటీసీ కంపెనీ తమ సమస్యలను సహృదయం తో అర్థం చేసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జీ విజయారావు, ఎన్ రాజయ్య, పాషా, మార్కండేయ, రాము లు, జీవీ కృష్ణ, కృష్ణ, సీహెచ్ రమేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచారి

మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, పాల్గొన్న ఉపాధ్యాయులు

పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఐనవోలు, అక్టోబర్ 12 : మండలంలోని వివిధ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పుర స్కరించుకొని మండలంలోని ఉడుతగూడెం, ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్, కొండపర్తి, గర్మిళ్లపల్లి, నందనం, కేజీబీవీ, వెంకటాపురం, వనమా లకనపర్తి పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యా ర్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మలను ముస్తాబు చేసి బతుకమ్మ ఆట, పాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరవచ్చు

ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఏ వరదారెడ్డి

హసన్‌పర్తి, అక్టోబర్ 12 : విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఏ వరదారెడ్డి తెలిపారు. అనంతసా గర్‌లోని ఎస్సార్ యూనివర్శిటీ, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో వ్యవసాయ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ ఏ వరదారెడ్డి, యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్ హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గాలి, నీరు ఎంత ముఖ్యమైనవో వ్యవసాయం కూడా అంతే ముఖ్యమైందన్నారు. వ్యవసాయ డిగ్రీ ప్రాక్టికల్స్ నిర్వహించడానికి అనువుగా 50ఎకరాల వ్యవసాయ పంటలను కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సాగు చేస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థులను ప్రోత్సహించి వారికి మంచి భవిష్యత్‌ను ఇవ్వా లని కోరారు. విద్యార్థులు కోర్సు ఇష్టపడి చదివితే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదు గుతారని సూచించారు. వ్యవసాయంలో కృత్రిమ మేదస్సు ఎలా ఉపయోడ పడుతుందో తెలిపారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వాడకంపై వివరించారు. కార్యక్రమంలో సీఈవో నవీన్‌కుమార్, డీన్ భూపాల్‌రాజ్, వివిధ విభాగాధి పతులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శికి సన్మానం


అబ్దుల్ గఫార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పర్వతగిరి, అక్టోబర్ 12 : మండలంలోని గోపనపెల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మహ్మద్ అబ్దుల్ గఫార్ పీఆర్టీయూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం హెచ్ఎం జంపాల లింగమూర్తి అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ గఫార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పూర్ణచందర్‌రావు, నాసం శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, గోనెల రమేశ్, ఫరీద్, శ్రీధర్, సదానందం, దామోదర్, ప్రణయ్‌కుమార్, కరుణాకర్, ఉపేంద్ర, సరిత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గారె కొమురుమల్లు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న గోపాల్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 12 : మండలంలోని పలు గ్రా మాల్లో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు గురువారం విస్కృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో వివిధ కారణా లతో మృత్యువాతపడిన బాధిత కుటుంబాలను ఆయన కలిసి పరామర్శించారు. మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన గారె కొమురుమల్లు అనారోగ్యంతో మృతి చెందగా కొమురుమల్లు మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఇదే గ్రామానికి చెందిన ఊగ రామయ్య ఇటీవల మృతి చెంద గా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని ఏకేతండాకు చెందిన నరేశ్, బాలాజీ దవాఖానలో ఉన్న మూడు రమేశ్‌లను పరామర్శించి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో గోపాల్ రావు వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు బొమ్మెర వీరస్వామి, చిన్నాల రాజబాబు, బండి అనూషారాజబాబు, కుల్లా వెంకన్న, ఆకారపు వెంకటాచారి, మంగిశెట్టి రాజు, మహ్మద్ అమ్జద్‌పాషా, హలావత్ సోమానాయక్, మాలోత్ వసుందర్‌నాయక్, మూడు రవీందర్‌నాయక్, చందు సతీశ్‌యాదవ్, గారె కిరణ్ పాల్గొన్నారు.